## విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

జిల్లా బ్యూరో చీఫ్‌లు — జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు

నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు — మండల రిపోర్టర్‌లు

సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :

8328649322, 9398236146.



# తొవ్వ

సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి

సంపుటి : 1 | సంచిక : 299 | ఆదివారం 1-06-2025 | ఎడిటర్ : ముఖేష్ వీరంటి | పేజీలు: 2 | వెల : 5 రూ/.


## యుద్ధ విమానాలు కోల్పోయింది నిజమే: సీడీఎస్

**న్యూఢిల్లీ:** ఆపరేషన్ సింధూర్ సమయంలో భారతీయ యుద్ధ విమానాలు కూలినట్లు పాకిస్థాన్ పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే ఆ అంశంపై ఇవాళ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్(%జణూ ూఅఱశ్రీ జష్ట్రబష్ట్రుఅ%) రియాక్ట్ అయ్యారు. బ్లూమ్‌బర్గ్ టీవీకి ఇచ్చిన ఇంటర్వ్యూలో యుద్ధ విమానాల కూల్చివేత ప్రశ్నకు స్పందించారు. ఆపరేషన్ సింధూర్ సమయంలో యుద్ధ విమానాలు కూలిన మాట వాస్తవమే అని అంగీకరించారు. కానీ ఎన్ని యుద్ధ విమానాలు కూలాయన్న ప్రశ్నకు ఆయన నేరుగా సమాధానం ఇవ్వలేదు. యుద్ధ విమానం కూలిందా అన్న అంశం ముఖ్యమైంది కాదు అని, ఎందుకు కూలయన్నదే కీలక అంశం అవుతుందని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్ పేర్కొన్నారు. ఆరు యుద్ధ విమానాలు కూల్చినట్లు పాకిస్థాన్ చేస్తున్న ఆరోపణలను ఆయన కొట్టిపారేశారు. కానీ సంఖ్య విషయంలో ఆయన స్పష్టతను ఇవ్వలేదు. ఆపరేషన్ సింధూర్ సమయంలో జరిగిన వ్యూహాత్మక లోపాల్ని గుర్తించగలిగామని, దాన్ని పరిష్కరించామని, ఆ తర్వాత రెండు రోజుల్లోనే మళ్లీ రంగంలోకి దిగామని, మన యుద్ధ విమానాలను శత్రువులపై దింపామని, లాంగ్ రేంజ్ టార్గెట్లను కూడా చేధించామని చౌహాన్ తెలిపారు.

# మన యుద్ధ విమానాలు
# కూలటం నిజమే

**- చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ వెల్లడి**

**- ఫైటర్లు కూలాయని తొలిసారి అధికారికంగా అంగీకారం**



**సింగపూర్, మే 31:** ఆపరేషన్ సిందూర్ సమ యంలో భారత్ యుద్ధ విమానా లను కోల్పోయి ందని చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్ అంగీకరిం చారు. ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయినదీ వెల్లడిం చలేదు. నాలుగు రాఫెల్‌లు సహా ఆరు ఫైటం ప్లను కూల్చామని పాకిస్థాన్ చెబుతున్నది మాత్రం తప్పు అని స్పష్టం చేశారు. ఎన్ని ఫైటర్లు కూలాయన్నది ముఖ్యం కాదని, ఎందుకు కూలిపోయా యన్నది కీలకమని పేర్కొన్నారు. తప్పు ఎక్కడ జరిగిందో వెంటనే గుర్తించి సరిదిద్దుకున్నామని.. తర్వాత రెండు రోజుల్లోనే అన్ని రకాల విమానాలు, ఆయుధాలతో కచ్చితమైన దాడులు చేసి పాక్‌ను దెబ్బకొట్టామని తెలిపారు. పాక్‌తో నెలకొన్న ఉద్రిక్తతల్లో భారత్ యుద్ధ విమానాలను కోల్పోయిందన్న అంశాన్ని అధికారికంగా అంగీకరించడం ఇదే తొలిసారి. శనివారం సింగపూర్‌లో జరిగిన 'షాంగ్రీ లా డైలాగ్ సెక్యూ రిటీ ఫోరం' సదస్సుకు హాజరైన సీడీఎస్ అనిల్ చౌహాన్.. అక్కడ బ్లూమ్ బర్గ్ టీవీకి, రాయిటర్స్‌కు విడిగా ఇంటర్వ్యూలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆరు భారత యుద్ధ విమా నాలను కూల్చామని పాకిస్థాన్ ప్రధాని షహ బాజ్ షరీఫ్ చేసిన ప్రకటనను ప్రస్తావిం చగా.. "ఎన్ని విమానాలు కూలాయన్నది ముఖ్యం కాదు.. ఎందుకు కూలిపో యాయి, తప్పు ఎక్కడ జరిగిందన్నది ముఖ్యం. యుద్ధం జరిగినప్పుడు నష్టాలు ఉండక మానవు. మే 7న ఆపరేషన్ సిందూర్ మొదలైన సమయంలో భారత్‌కు కొంత నష్టం జరిగింది. ఆ నష్టాలకు కారణమేంటి, ఆ తర్వాత చేయాల్సినది ఏమిటి అనే దానిపై దృష్టిపెట్టాం. మేం చేసిన వ్యూహాత్మక తప్పిదం ఏమిటో వెంటనే గుర్తించి విశ్లేషించాం. దానిని వెంటనే సరిదిద్దుకు న్నాం. రెండు రోజుల్లోనే అన్ని రకాల యుద్ధ విమానాలను ఆయుధాలతో రంగం లోకి తెచ్చాం" అని అనిల్ చౌహాన్ పేర్కొన్నారు.

## ఉత్తమ్‌వి అన్నీ ఉత్త మాటలే..

### వందశాతం రుణమాఫీ ఎక్కడ?

**మహేశ్‌కుమార్ గౌడ్‌వి చిల్లర వ్యాఖ్యలు: హరీశ్‌రావు**

**సిద్దిపేట రూరల్, హైదరాబాద్, మే 31:**
కాళేశ్వరం ప్రాజెక్టుతో రైతులు రెండు పంటలు పండించుకుంటుంటే, కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం చేసేవాళ్లు కొందరు ఏం తింటున్నారో అర్థం కావడం లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం సిద్దిపేట రూరల్ మం డలం రాఘవాపూర్‌లో, నారాయణరావుపేట మండలం గుర్రాలగొందిలో బోనాల ఉత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కాళేశ్వరంతో ఎలాంటి ఉపయోగం జరగలేదని ఉత్తి మాటలు చెబుతున్న ఉత్తమ్ కుమార్‌రెడ్డికి మండుటెండల్లో మత్తళ్లు దుంకుతున్నా, చెరువుల్లో నీళ్లు కనిపించడం లేదా అని ప్రశ్నించారు.









### అధికారంలో ఉన్నా లేకున్నా తెలంగాణ అభివృద్ధే

## మా అభిమతం : కేటీఆర్

**ఇంగ్లాండ్ :** దిగ్గజ కార్పోరేట్ సంస్థలకు తెలంగాణ బిడ్డలు సేవలు అందించడం మనందరికీ గర్వకారణం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అధికారంలో ఉన్నా లేకున్నా..



తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే తమ అభిమతం అన్న కేటీఆర్, ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే తన విధానం అన్నారు. పెట్టుబడులు వచ్చి తెలంగాణ యువతకు భారీగా ఉపాధి అవకాశాలు దొరకాలన్నారు. అందుకోసం తమ సర్వశక్తులు ఉపయోగిస్తామన్నారు. ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన పిడిఎస్ఎల్ నాలెడ్జ్ సెంటర్‌ను కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్.. తెలంగాణ విజయాల గురించి మాట్లాడటానికి ఎల్లప్పుడూ తనకు గర్వంగా ఉంటుందన్నారు. ఈ అద్భుతమైన అవకాశాన్ని ఇచ్చినందుకు %ూణూూ% కి ధన్యవాదాలు తెలిపారు. ఆటోమొబైల్ రంగంలో పిడిఎస్ఎల్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. తమ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించాలని కోరిన కేటీఆర్, ఇంగ్లాండ్‌లో యూనివర్సిటీ, ఇండస్ట్రీల మధ్య ఉన్న పరస్పర సహకారం తనను ఆశ్చర్యపరిచిందన్నారు.













# మళ్ళీ విజృంభిస్తున్న కరోనా మహమ్మారి

**- దేశవ్యాప్తంగా 2700 కేసులు 7 గురు మృతి... - మాస్క్ లు వాడాలి.... అప్రమత్తంగా ఉండాలి**



**తొవ్వ. ప్రతినిధి మే 31**
దేశంలో కరోనా వైరస్ వేగంగా వ్యాపిస్తోంది. ఇప్పటికే కొవిడ్? 19 కేసులు 2700 దాటగా, గడిచిన 24 గంటల్లో ఏడుగురు మృతి చెందారు. రానున్న వర్షాకాలం సీజనల్ వ్యాధుల దృశ్య మరింత అప్రమాతంగా ఉండాలని ఆరోగ్య శాఖ ఉత్తర్వులు జారీ చేశారు.

**వేగంగా పెరుగుతున్న కేసులు**
గతవారంలో 5 రెట్ల వేగంతో కొవిడ్ కేసులు పెరిగినట్టు అధికారులు చెప్పారు. కరోనా వైరస్ కారణంగా మహారాష్ట్రలో ఇద్దరు, ఢిల్లీ, గుజరాత్, కర్ణాటక, పంజాబ్, తమిళనాడులో ఒక్కొక్కరు చొప్పున చనిపోయారు. వైరస్ వ్యాప్తి వేగంగా జరగుతుండడం, మరణాలు కూడా క్రమంగా పెరగుతున్న నేపథ్యంలో ఆయా రాష్ట్రప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. కొవిడ్ లక్షణాలు ఉన్న పిల్లలను పాఠశాలలకు పంపవద్దని ఇప్పటికే కర్ణాటక ప్రభుత్వం సర్క్యులర్? జారీ చేసింది.

**రాష్ట్రాల వారీగా కొవిడ్ 19 కేసులు**
కేంద్ర ఆరోగ్య శాఖ లెక్కల ప్రకారం కొవిడ్ కేసుల సంఖ్య 2,710కి చేరింది. అత్యధికంగా కేరళలో 1,147 కేసులు నమోదయ్యాయని. 424 కేసులతో మహారాష్ట్ర ఆ తర్వాతి స్థానంలో ఉంది. ఢిల్లీ-294, గుజరాత్ -223, కర్ణాటక- 148, తమిళనాడు-148, పశ్చిమ బంగాల్-116 కేసులు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. కాగా రాజస్థాన్- 51, ఉత్తరప్రదేశ్- 42, పుదుచ్చేరి- 25, హరియాణా- 20, ఆంధ్రప్రదేశ్- 16, మధ్యప్రదేశ్- 10, గోవా-7,ఒడిశా-4, పంజాబ్-4, జమ్మూకశ్మీర్-4, తెలంగాణ-3, అరుణాచల్ ప్రదేశ్-3, చండీగఢ్-3, మిజోరం-2, అసోం-2 చొప్పున కొవిడ్ కేసులు నమోదు అయ్యాయి.

**జాగ్రత్త చర్యలు:**
కరోనా వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. జ్వరం, దగ్గు, జలుబు, గొంతునొప్పి లక్షణాలు కనిపిస్తే ఇంట్లో విడిగా ఉండాలని, వైద్యుల సలహాలు, సూచనలు అనుసరించి మందులు వాడాలని చెబుతున్నారు. రుచి, వాసనలను కోల్పోవడం లేదా వాటిని గుర్తించే సామర్థ్యం తగ్గడం, చలి, కండరాల నొప్పులు, ఆకలి మందగించడం- ఈ లక్షణాలు ఉన్నవారు కూడా కరోనా టెస్ట్?లు చేయించుకోవడం మంచిదని ప్రయాణాల్లోనూ, జనసమూహాల్లో ఉన్నప్పుడు తప్పని సరిగా మాస్కులు వాడాలని సూచించారు. కొవిడ్ కేసుల ప్రభావిత ప్రాంతాల నుంచి వచ్చినవారు అనుమానిత లక్షణాలు కనిపిస్తే వెంటనే నిర్ధరణ పరీక్షలు చేయించుకోవాలని పేర్కొన్నారు. అదే విధంగా తరచూ చేతులు శుభ్రం చేసుకోవాలని సూచించారు.

# భూ భారతి చట్టం అమలుపై గ్రామాల్లో రెవెన్యూ అవగాహన సదస్సులు

**తహసిల్దార్ చందా. నరేష్**

**జూన్ 3 నుంచి 20 వరకు గ్రామాల వారీగా తేదీల వివరాలు వెల్లడి**



**తొవ్వ, నెల్లికుదురు, మే 31**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి చట్టం అమలుపై గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించడంతోపాటు సమస్యల అర్జీలను స్వీకరించడం కోసం ప్రభుత్వం జూన్ 3 నుంచి 20 వరకు గ్రామాల్లో రెవెన్యూ అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ చందా నరేష్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని కార్యాలయంలో ఆయన రెవెన్యూ గ్రామాల వారిగా నిర్వహించేతేదీలను వెల్లడించారు. 3న వావిలాల, శ్రీ రాజ్య తండా, బ్రాహ్మణ కొత్తపల్లి, 4న నైనాల, జామ తండా, హనుమాన్ తండా, ఆలేరు, హెమ్ల తండా, 5న నరసింహుల గూడెం, కాశ్య తండా, బంజర, కాచికల్, 6న రామాంజపురం, శ్రీరామగిరి,9 ఎర్రబెల్లి గూడెం, బడి తండా, సౌల్ల తండా, మునిగల వీడు, 10 మేచ రాజు పల్లి, పెద్ద తండా, మదనతుర్తి, వస్త్రం తండా, దుర్గ భవాని తండా, 11 రాజుల కొత్తపల్లి, సీతారాంపురం, 12 నెల్లికుదురు, రామన్నగూడెం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు, ప్రతి గ్రామంలో ఉదయం 9 గంటల నుంచి 4 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఎర్రబెల్లి గూడెంలో జీలుగు విత్తనాల పంపిణీ




**తొవ్వ, నెల్లికుదురు, మే 31**
మండలంలోని ఎర్రబెల్లిగూడెం రైతు వేదిక భవనంలో ఐటిసి- ఎం ఎస్ కె భద్రాచలం వారి సహకారంతో కన్వర్జెన్సీ కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యవసాయ శాఖ, ఎఫర్ట్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు పచ్చి రొట్టె ఎరువుల వాడకంపై అవగాహన కల్పించి రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్న జీలుగు విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లస్టర్ వ్యవసాయ అధికారి ఆర్ చందన మాట్లాడుతూ రైతులు గత కొన్ని సంవత్సరాల నుండి రసాయన క్రిమిసంహారక మందులు అధిక మోతాదులో వినియోగించడం జరుగుతుందని తద్వారా భూమి పోషకాలను కోల్పోయి నీ సారవంతంగా తయారై జీవం కోల్పోవడం జరుగుతుందన్నారు దీనివలన సరియైన దిగుబడులు సాధించలేకపోతున్నందున ప్రత్యమయంగా భూసారం పెంపొందించుటకై ప్రభుత్వాలు అందిస్తున్న జనుము, జీలుగులు వంటి పచ్చి రొట్టె ఎరువులను పంటకు ముందు చల్లుకోవాలని 45 రోజుల తర్వాత దుక్కిలో కలియ దున్నడం వలన భూమిలో కలిసిపోయి భూమి సారవంతంగా తయారయి పోషకాలు పంటకు సమృద్ధిగా అందించబడి అధిక దిగుబడులను రాబట్టడానికి ఎంతో మేలు చేస్తుందని వివరించారు. కావున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు అనంతరం సంస్థ ప్రతినిధి వంగాల రవీందర్ మాట్లాడుతూ సంస్థ ద్వారా జిల్లాలో చేపడుతున్న కార్యక్రమాలను తెలిపారు. కార్యక్రమంలో స్థానిక రైతులు గాదె అశోక్, శ్రీను, ప్రశాంత్, భూక్యరాజు ,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిబ్బంది రవీందర్, మహేష్ తదితరులున్నారు.

# అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఏకైక నేత సీఎం రేవంత్ రెడ్డి

**కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్**

**తొవ్వ, నెల్లికుదురు, మే 31**
తెలంగాణ రాష్ట్రాన్ని గత పాలకులు అప్పుల్లో ముంచి వెళ్తే ఆర్థిక సంస్కరణలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఏకైక నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి అని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. శనివారం మహబూబాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నెల్లికుదురు మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు స్థానిక తహసీల్దార్ చందా నరేష్, మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గూగులోత్ బాలాజీ నాయకులతో కలిసి లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. ప్రజా పాలనలో పైరవిలకు తావు లేకుండా పారదర్శకంగా పథకాలను అందిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి లక్ష్యంగా అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు త్వరలోనే నిధులు మంజూరు చేస్తామన్నారు. వర్షాకాలం సమీపిస్తున్నందున చెరువుల మర్మత్తుకు త్వరితగతిన నిధులు వచ్చేలా శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామన్నారు. గత పాలకుల విమర్శలకు తావు లేకుండా ప్రతి మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల లబ్ధిదారులతోపాటు మండల నేతలు తదితరులు ఉన్నారు.



## యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలి

**మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి**

**ఆరుట్లలో స్కై ఫైవ్ ఫోటో స్టూడియో ప్రారంభం**



**తొవ్వ, ప్రతినిధి. మే 31:**
యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని ఆరుట్ల మాజీ సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు శనివారం నాడు ఆరుట్ల గ్రామంలో బైకని శ్రీకాంత్ యాదవ్ ఏర్పాటు చేసిన SKY 5 ఫోటో స్టూడియోను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు మార్గంలో వెళ్లకుండా తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఏదైనా రంగాన్ని ఎంచుకొని ఆయా రంగాల్లో ఉన్నతంగా రాణించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ పాండాల జంగయ్య గౌడ్ గ్రామస్తులు మాడ్గుల కృష్ణ మార సురేష్ ఎన్నిదుల సురేష్ వస్పరి కుమార్ దాసరమోని రమేష్ చెరుకు నర్సింహా కంబాలపల్లి బుగ్గరాములు దాసరమోని అశోక్ బైకని జంగయ్య బైకని ఐలయ్య సిద్దగోని రమేష్ నూకం జంగయ్య బైకని అరుణ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## పదవి విరమణ పొందిన జాడ అంజయ్య



**యాదాద్రి జిల్లా: వలిగొండ: తొవ్వ ప్రతినిధి :మే 31**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీమత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వెంకటాపురం యందు జాడ అంజయ్య ఆఫీస్ సబార్డినేట్ 35 సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందిస్తూ శనివారం రోజున పదవీ విరమణ పొందియున్నారు. దేవస్థానం చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, కార్యనిర్వహణాధికారి సల్వాది మోహన్ బాబు వారి సేవలను కొనియాడారు. మంచితనానికి, సహనానికి మారుపేరుగా ఉండేవారని అర్చక, సిబ్బంది సాదరంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తలు, కుటుంబ సభ్యులు, అర్చక,సిబ్బంది, బంధు మిత్రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉచిత సౌకర్యాలు

**మండల విద్యాశాఖ అధికారి ఏ రాందాస్**




**తొవ్వ,నెల్లికుదురు, మే 31**
ప్రభుత్వ పాఠశాలల్లోనే ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం తదితర ఉచిత సౌకర్యాలు విద్యార్థులకు అందుబాటులో ఉంటాయని మండల విద్యాశాఖ అధికారి ఏ రాందాస్ అన్నారు మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో శనివారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలను పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు తల్లిదండ్రులు తమ తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపించి ఆర్థికంగా ఇబ్బంది పడవద్దని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని తెలిపారు. పాఠశాలలు పునః ప్రారంభం నాటికి విద్యార్థులకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మండల ఎం ఐ ఎస్ కోఆర్డినేటర్ ఎం.సుధాకర్ సిఆర్పిలు బి వీరస్వామి ఏ భాస్కర్ రావు డి రవి బి కవిత జె కవిత ఐ ఈ ఆర్ పి యాకయ్య మెసెంజర్ ఆర్ యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కి సన్మానం

**మల్లాపూర్ మే 31,ప్రజాజ్యోతి:**
మల్లాపూర్ మండలనికి నూతనంగా వచ్చిన తహసీల్దార్ గుగ్గిళ రమేష్ గౌడ్ ని సర్వాయి పాపన్న రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్వాయి పాపన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు గొల్లపల్లి రామ గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్వాయి పాపన్న రాష్ట్ర సంఘం ఉపాధ్యక్షులు గొల్లపల్లి రామ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రంగురామా గౌడ్, జాతీయ సంఘం గౌడ సంఘం సలహాదారుడు పొన్నం రామ గౌడ్, ముద్దం సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు.



# టాలీవుడ్ నటి కల్పికపై దాడి

గచ్చిబౌలి విప్రో సర్కిల్ వద్ద ఉన్న ప్రముఖ ప్రిజం పబ్‌లో టాలీవుడ్ నటి కల్పికపై దాడి జరిగిన ఘటన హైదరాబాద్‌లో కలకలం రేపింది. బర్త్‌డే కేక్ విషయంలో పబ్ నిర్వాహకులతో జరిగిన వాగ్వాదం తీవ్రమైన నేపథ్యంలో ఈ దాడి జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. నటి కల్పిక, తన స్నేహితులతో కలిసి ఒక బర్త్‌డే వేడుకలో పాల్గొనేందుకు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ప్రాంతంలో ఉన్న ప్రిజం పబ్‌కు వెళ్లినట్లు సమాచారం. ఈ సందర్భంగా బర్త్‌డే కేక్‌కు సంబంధించిన విషయంపై కల్పిక మరియు పబ్ సిబ్బంది మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఈ వివాదం కాస్త తీవ్రమై, పబ్ నిర్వాహకులు కల్పికపై బూతులతో రెచ్చిపోయి, ఆమెపై దాడికి దిగినట్లు తెలుస్తోంది. కల్పిక ఆరోపణల ప్రకారం, పబ్ సిబ్బంది ఆమెను 'డ్రగ్గిస్ట్' అంటూ అవమానకరంగా మాట్లాడటమే కాక, దురుసుగా ప్రవర్తించారు. ఈ ఘటనతో ఆగ్రహించిన కల్పిక, పబ్ యాజమాన్యం పట్ల పోలీసులకు ఫిర్యాదు చేయడానికి ప్రయత్నించగా, పోలీసులు కూడా తగిన సహకారం అందించలేదని ఆమె ఆరోపించారు. అనంతరం స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు. పబ్ సిబ్బంది, నిర్వాహకులపై ఆరోపణలను పరిశీలిస్తున్న పోలీసులు, ఘటనకు సంబంధించిన సీసీటీవీ ఫుటేజ్‌ను సేకరించి, సాక్షుల వాంగ్మూలాలను రికార్డు చేసే పనిలో ఉన్నారు. కల్పిక ఈ ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పబ్ నిర్వాహకులు తనపై దాడి చేయడమే కాక, అవమానకరంగా మాట్లాడారని, పోలీసులు కూడా తన ఫిర్యాదును సీరియస్‌గా తీసుకోలేదని ఆమె ఆరోపించారు. ఈ ఘటన తనను మానసికంగా కృంగదీసిందని, ఇలాంటి పరిస్థితులు ఎవరికి ఎదురు కాకూడదని ఆమె పేర్కొన్నారు. ఇటీవల బేబీలాన్ పబ్‌లో జరిగిన గొడవ మరవకముందే, ప్రిజం పబ్‌లో ఈ దాడి జరగడం ఆందోళనకు గురిచేస్తోంది. నగరంలోని పబ్‌లలో భద్రతా ప్రమాణాలు, సిబ్బంది ప్రవర్తనపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

# ఫొటో వెనక మతలబు



తెలుగు ఇండస్ట్రీలో అనతికాలంలోనే అగ్ర నాయికల్లో ఒకరిగా గుర్తుంపును తెచ్చుకుంది అచ్చ తెలుగందం శ్రీలీల. జయాపజయాలతో సంబంధం లేకుండా భారీ చిత్రాల్లో అవకాశాలను సొంతం చేసుకుంటూ కెరీర్‌లో దూసుకుపోతున్నది. తాజాగా ఈ భామ ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో షేర్ చేసిన ఓ ఫొటో అందరిలో ఆసక్తిని పెంచింది. ఆమె కుటుంబ సభ్యులు పసుపు, కుంకుమ రాసి ఆశీర్వదిస్తున్న ఫొటోలను పంచుకున్న శ్రీలీల..వాటికి 'బిగ్‌డే' 'కమింగ్ సూన్' అనే క్యాప్షన్‌లను జత చేసింది. ఈ ఫొటోలను చూసిన నెటిజన్లు .. శ్రీలీల నిశ్చితార్థ వేడుకను జరుపుకుందని కామెంట్లు చేస్తున్నారు. మరికొందరేమో ఏదైనా వాణిజ్య ప్రకటన కోసం శ్రీలీల ఈ ఫొటోలను షేర్ చేసిందని, ఎంగేజ్‌మెంట్ వంటి ప్రత్యేక సందర్భాన్ని ఆమె ఎందుకు గోప్యంగా ఉంచుతుందని అభిప్రాయపడుతున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం నిశ్చితార్థ వార్తల్లో ఏమాత్రం నిజం లేదని తెలిసింది. శ్రీలీల కుటుంబ సభ్యులు ఇంట్లో జరిగే ప్రతీ వేడుకను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తారని, ఈ ఫొటో కూడా అలాంటి వేడుక సందర్భంగా తీసిందేనని అంటున్నారు. ఏదిఏమైనా ఒక్క ఫొటో అభిమానుల్లో అనేక చర్చలకు దారితీసింది.



# ఆడితే వెరీగుడ్.. ఆడకపోతే బ్యాడ్‌లక్!

అందం, మానసిక పరిపూర్ణత అలంకారాలుగా చేసుకున్న నటి రష్మిక మందన్నా. బాలీవుడ్‌లో ఆమె నటించిన, యానిమల్, చావా చిత్రాలు భారీ విజయాలను నమోదు చేయగా, సల్మాన్‌ఖాన్‌తో ఆమె నటించిన 'సికిందర్' సినిమా మాత్రం చేదు అనుభవాన్నే మిగిల్చింది. ఈ విషయంపై ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆమె స్పందించింది. 'జీవితంలో ఏదీ శాశ్వతం కాదు. ఈ రోజు ఉన్నట్టు రేపు ఉండదు. అదే జీవితం. మనం ఏ పరిస్థితుల్లో ఉన్నా కుటుంబ సభ్యుల నుంచి, స్నేహితుల నుంచి మద్దతు లభిస్తున్నదీ అంటే.. ఇక మనకు మించిన అదృష్టవంతులు వేరొకరు లేరని అర్థం. నేను చేసే ఏ సినిమా విషయంలోనూ ఎక్స్‌పెక్టేషన్స్ పెట్టుకోను. అది బాగా ఆడితే వెరీగుడ్. ఆడపోతే బ్యాడ్‌లక్..అంతే.' అని చెప్పుకొచ్చింది రష్మిక. ఇంకా చెబుతూ 'జీవితంలో కఠినమైన పాఠాలుండవ్. అన్నీ విలువైన పాఠాలే ఉంటాయి. మనం వాటిని తీసుకునే విధానంలోనే తేడా ఉంటుంది. ఈ సందర్భంగా అందరికీ నేనిచ్చే సలహా ఒక్కటే. ఇతరులను సంతోషపెట్టాలనే భారాన్ని మాత్రం మోయకండి. మీ ఆనందంపై దృష్టి పెట్టండి. అప్పుడు మీ కుటుంబాలు కూడా బావుంటాయి.' అని పేర్కొన్నది రష్మిక మందన్నా.




# మిస్ వరల్డ్‌గా థాయ్‌లాండ్ సుందరి సుచాత ఓపల్ చువాంగ్‌శ్రీ

2025 ఎ హైదరాబాద్ వేదికగా జరిగిన 72వ ఎడిషన్ మిస్ వరల్డ్ పోటీల్లో విజేతగా థాయ్‌లాండ్ సుందరి సుచాత ఓపల్ చువాంగ్ శ్రీ నిలిచింది. న్యాయ నిర్ణేతలు అడిగిన ప్రశ్నకు 45 సెకన్లలో సమాధానం ఇచ్చి మిస్ వరల్డ్ కిరీటాన్ని ఎగరేసుకొని పోయింది. ఇథియోపియా సుందరి హస్సెట్ డెరెజేను వెనక్కి నెట్టి విజేతగా నిలిచింది. గత మిస్‌వరల్డ్ చెక్ రిపబ్లిక్‌కు చెందిన క్రిస్టినా పిస్కోవా కిరీటాన్ని అలంకరించింది. విజేతను ప్రకటించగానే సుచాత భావోద్వేగానికి గురైంది. రన్నరప్ మిస్ ఇథియోపియా హాసెట్ డెరెజే, రెండో రన్నరప్.. మిస్ పోలాండ్ మజా క్లాజ్డా, మూడో రన్నరప్.. మిస్ మార్టినిక్ ఆరేలీ జోచిమ్ నిలిచింది. 72వ మిస్ వరల్డ్ ఫైనల్ పోటీలు హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో ఘనంగా జరిగాయి. 108 దేశాల అందాల భామలు పోటీల్లో పాల్గొన్నారు. మిస్ వలర్డ్ అమెరికాస్ అండ్ కరేబియన్ టాప్–1లో మార్టినిక్ నిలిచింది. ఆఫ్రికా కాంటినెంట్ నుంచి టాప్–1లో ఇథియోపియా, యూరప్ కాంటినెంట్ నుంచి టాప్–1లో పోలెండ్, ఏషియా అండ్ ఓషియానా నుంచి టాప్–1లో థాయిలాండ్ నిలిచింది. మిస్ ఇండియా నందిని గుప్తా టాప్–8లో చోటు దక్కించుకోలేకపోయింది. పోటీలకు న్యాయనిర్ణేతలుగా మిస్ వరల్డ్ సీఈఓ జూలియా మోర్లీ, నటుడు సోనూ సూద్, హీరో రానా దగ్గుబాటి, తెలంగాణ ఐఏఎస్ అధికారి జయేశ్ రంజన్, మాజీ మిస్ వరల్డ్ మనూషి చిల్లర్, సినీనటి నమ్రత శిరోద్కర్, డోనా వ్యవహరించగా.. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు పలువురు మంత్రులు, ప్రముఖ సినీ నటుడు చిరంజీవి పలువురు ప్రముఖులు హాజరయ్యారు.

Published and printed by; MUKESH VEERANTI.TEL NO;T/TG/619.2024.Cell no ;9398236146.8328649322.gmail.Thovvanews@gmail.com Head office:THOVVA NEWS.#5-70/5/4. PLOT NO 36.SAI MAHADEV NAGAR.PARVATHAPUR.MEDIPALLI. FIZADHIGUDAMEDCHAL MALKAJGIRI..Pin.5000399398236146

ఆదివారం 28 - 04 - 2025

Page 2

జనరల్ న్యూస్


# నిత్యం ప్రజల కోసమే సంజీవ్ నాయక్...!

## -ప్రజా సమస్యలపై తలుపు తడితే నీనున్నా...!
## -మాట ఇస్తే...పని అయ్యేదాకా...వారి వెంటే..
## -ఆ నాయకుడే...! సంజీవ్ నాయక్

**బయ్యారం,తోవ్వ,మే 31.**

నిత్యం ప్రజల మధ్యన ఉండి ప్రజాసేవకే తన రాజకీయ జీవితం అంకితం చేసే బిఆర్ఎస్ నాయకుడు సంజీవ్ నాయక్.మాట తప్పని ప్రజా నాయకుడు...మరికొందరికి ఆశ..శ్వాస. ప్రజల కోసం కష్ట పడటం, పదవుల కోసం కాకుండా నమ్మిన సిద్ధాంతం కోసం,ఇచ్చిన మాటను నిలుపుకోవడం కోసం ఆయన పడిన కష్టం నచ్చిందని అభిమానులు చెప్తారు. ఎన్నో మంచి పనులతో ప్రజల హృదయాల్లో నిలిచిపోయిన అజాత శత్రువు ఆయన. అందరినీ కలుపుకుపోయిన..అందరితో కలిసిపోయిన నాయకుడు సంజీవ్ నాయక్ రాజకీయ జీవితం 2006 లో సర్పంచ్ గా ఎన్నికవడంతో మొదలైంది. 2019 టిఆర్ఎస్ పార్టీ తరపున జెడ్పిటీసి గా చివ్వేంలా మండలం నుండి ఎన్నికయ్యారు,2013 సంవత్సరంలో తెలంగాణ ట్రైబుల్ టీచర్ ఫెడరేషన్ ను స్థాపించారు.ఎల్ఎచ్ పిఎస్ రాష్ట్ర అధ్యక్షులుగా 2010 నుండి2014 వరకు పని





చేశారు.తెలంగాణ ఉద్యమంలో స్వామి గౌడ్, కోదండరాం వంటి ఉద్యమ నాయకులతో పనిచేశారు.ఆ తర్వాత తెలంగాణలో గిరిజనులకు పొడు భూములకు పట్టాలు ఇప్పించడం కోసం విశేష కృషి చేశారు.సంజీవ్ నాయక్ పోరాట ఫలితంగా గిరిజనులకు పొడు పట్టాలు మంజూరు అయ్యాయి. జీ ఓ నెంబర్ 33 ద్వారా గిరిజన సహోదరులకు 10 శాతం రిజర్వేషన్ కోసం కృషి చేసి ప్రభుత్వం ద్వారా ప్రకటన చేపించారు.తెలంగాణలో గిరిజన తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చెయ్యడం కోసం కృషి చేసి సాధించారు.గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను ప్రభుత్వమే అధికారికంగా జరిపేందుకు సంజీవ్ నాయక్ కృషి చేశారు.ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు మాజీ ముఖ్య మంత్రి కే. చంద్రశేఖర్ రావు సహాయ సహకారాలతో సాధించారు.ఎన్నో అభివృద్ధి పనులు చేసిన నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారు. తెలంగాణ ఉద్యమ కాలంలో పాత నల్గొండ జిల్లాలో ముందు వరుసలో నిలబడి ఉద్యమించారు.ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరిన ఆయన తన



పనితీరుతో సీఎం కేసీఆర్ ప్రశంసలు అందుకున్నారు.ఆయన నడక మంచి వైపు%ొ%ఆయన ఓర్పు మార్పు వైపు%ొ%ఆయన తపన ప్రజల కోసం. నీతి-నిజాయితీ ఆయన బలం. మంచితనం, మానవత్వం ఆయన బలగం. ఇచ్చిన మాట కోసం మాట తప్పని నాయకుడు.. పేద ప్రజల గుండె చప్పుడు..న్యాయం కోసం, నిజం కోసం, మంచి కోసం జీవితమంతా నిక్కచ్చి పోరాడే నాయకుడు.రాజకీయాల్లో చురుకుగా ఉంటు ప్రజాసేవలో ఎప్పుడూ ముందుండేవారు.తన చివరి శ్వాస వరకు ప్రజల సంక్షేమం కోసమే కృషి చేసే నాయకుడు సంజీవ్ నాయక్.

## టీచర్ల సర్దుబాటు ఉత్తర్వులను పున: పరిశీలించుకోవాలి :

**తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేష్**



**తొవ్వ .మంచాల ,మే 31:**

టీచర్ల సర్దుబాటు ఉత్తర్వులను పున: పరిశీలించుకోవాలని తపస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పూజరి రమేష్ అన్నారు . శనివారం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలని, అభ్యసన సామర్థ్యాలను పెంచాలని, అందుకు ఉపాధ్యాయులు బాధ్యత వహించాలని చెప్పిన అధికారులు ఉపాధ్యాయుల సర్దుబాటు పేరిట ప్రాథమిక పాఠశాలలలో ఉపాధ్యాయులు లేకుండా చేయడం దారుణమని అన్నారు. ప్రభుత్వం సత్వరమే సర్దుబాటుకు సంబంధించినటువంటి ఉత్తర్వులను పునః పరిశీలించాలి అని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందాలంటే ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఉపాధ్యాయుడు ఉండేలా ప్రభుత్వం ఆలోచన చేయాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఒకప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ ని నియమించాలని, 30 మంది లోపు విద్యార్థులు ఉంటే ఇద్దరు టీచర్లు, 60 వరకు ఉంటే నాలుగురు టీచర్లు ఉండేలా ప్రభుత్వ ఉత్తర్వులు సవరించాలని, ప్రభుత్వ పాఠశాలలో ఎక్కువ మంది టీచర్లు ఉన్నప్పుడు ప్రజలకు నమ్మకం పెరిగి వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తారని, టీచర్ల సర్దుబాటు విషయం కూడా బడిబాట కార్యక్రమం పూర్తయిన తర్వాత అమలు చేయాలని అన్నారు.

## రేవుగట్టు నిర్మాణానికి యాభై వేయిలా రూపాయలను ఆర్థిక సహాయం



**తొవ్వ,శంషాబాద్ ప్రతినిధి , మే 31బీ**

మండల్ పాలమాకుల్ గ్రామంలో రేవుగట్టు నిర్మాణానికి యాభై వేయిలా రూపాయలను ఆర్థిక సాయన్ని గ్రామ పెద్దలు పోచన్నగారి యాదయ్య మద్దూరి అరుణాకర్ కట్ట రాములు అందించారు శనివారం శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం శేఖర్ యాదవ్ తో కలిసి పాల్గొన్నారు ఈకార్యక్రమంలో ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నరేందర్ మండల్ ఉపాధ్యక్షులు కోటేష్ గౌడ్ బంగారం కుమార్ నర్కుడ ఎంపీటీసీ అశోక్ మండల్ మైనార్టీ అధ్యక్షులు ఫాక్రు భాయ్ ప్రభాకర్ యాదవ్ వార్డ్ సభ్యులు ప్రవీణ్ తుమ్మల నర్సింహా శేఖర్ కుమార్ రాకేష్ సంజు శ్రీనాథ్ వినోద్ కుమార్ మహేందర్ ప్రభు మరియు పాలమాకుల్ గ్రామస్తులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే గారు మా గ్రామాలలో రోడ్లు బాగు చేయుండి-


**మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాలరెడ్డి కి వినతి**



**తొవ్వ,సంస్థాన్ నారాయణపూర్ ,మే 31:**

సంస్థాన్ నారాయణపురం మండలం గుజ్జ గ్రామంలో లింక్ రోడ్ల నిర్మాణం జరగడంలేదని గ్రామ యువకులు శనివారం అదే రోడ్ల వెంట పాదయాత్ర నిర్వహించి గ్రామపంచాయతీ వద్ద దీక్షతో నిరసన వ్యక్తం చేశారు, కొన్ని దశాబ్దాలుగా మా ఊరి అభివృద్ధిని పట్టించుకునే ప్రజా ప్రతినిధి కరువయ్యారని, ఇక్కడ ఎన్నికల ప్రచారానికి వచ్చే ఎమ్మెల్యేలు వచ్చిన ప్రతిసారి హామీలు ఇస్తారు కానీ రోడ్ల నిర్మాణం మాత్రం చేపట్టడం లేదు, దయచేసి మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి గారు ఇప్పుడైనా మా గ్రామానికి ఉన్న ప్రధాన సమస్య అయిన గుజ్జ నుండి చల్మడ,గుజ్జ నుండి ఏపూరు,గుజ్జ నుండి లింగ వారి గూడెం,గుజ్జ నుండి కోతులారం,ఈ రోడ్లన్నీ మంజూరు చేయించాలని వినూత్నంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎలిజాల శ్రీను, చిన్నం ప్రశాంత్ కుమార్, బొద్దుల సాంబశివరావు, పగిళ్ల శ్రీకాంత్, ఏనుగుల బాబు, చిన్నం రాజీవ్, పడసనబోయిన శంకర్, బంగారు వేణు,శ్రీపతి సమరసింహారెడ్డి, పోలోజు ప్రకాష్, వెలిజాల శ్రీకాంత్, పరసనబోయిన లింగస్వామి,దోటి సీతారాం,గోపరాజు మని, వెలిజాల మహేష్, పోలోజు శివ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## తొవ్వ ముచ్చట...



**ఉమ్మడి జిల్లా లో పోలీస్ అధికారుల( సర్కిల్ ఇన్స్పెక్టర్) బదీలీలకు రంగం సిద్ధమవుతున్నట్టు విశ్వసనీయ సమాచారం ఆయా నియోజకవర్గాల ప్రజాప్రతినిధుల చుట్టూ ప్రదక్షిణ చేస్తు అనుకూలంగా ఉంటాం మా పోస్ట్ కు రికమండ్ చేయండంటూ బేర సారాలు**

## వాడిగా వేడిగా ఆరుట్ల విద్య కమిటీ సమావేశం.

**విద్యార్థుల భవిష్యత్ ధ్యేయంగా కలిసి నడుద్దాం**



తొవ్వ ,మంచాల ,మే 31:

జిల్లాలో ఆరుట్ల పాఠశాలను ఆదర్శవంతంగా తీర్చి దిద్ది విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేయడానికి ఉపాధ్యాయులు విద్య కమిటీ విద్యార్థుల తల్లిదండ్రులు భాగస్వామ్యం అయి కలిసి నడుద్దాం అని పిలుపునిచ్చారు . శనివారం ఆరుట్ల పాఠశాల ఆవరణంలో స్కూల్ విద్యా కమిటీ సభ్యులు ప్రధాన ఉపాధ్యాయులు ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ గిరిధర్ మాజీ పద్మ షా తల్లిదండ్రుల కమిటీ సభ్యులు భాస్కర్ దేవరాజ్ జంగయ్య మల్లేష్ లాలా గారి జంగయ్య లు పాల్గొని పలు సూచనలు సలహాలు అందించారు

## ప్రతి ఉద్యోగి సేవాభావంతో పనిచేయాలి .అప్పుడే ప్రజల్లో గుర్తింపు..

**మున్సిపల్ మేనేజర్ జి. శ్రీనివాసరావు**



**తొవ్వ. ప్రతినిధి మే 31:**

ప్రతి ప్రభుత్వ ఉద్యోగి సేవాభావంతో పనిచేసినప్పుడే ప్రజలలో చిరస్థాయిలో నిలిచిపోతారని మహబూబాబాద్ పురపాలక సంఘం మేనేజర్ జి. శ్రీనివాసరావు అన్నారు శనివారం . మహబూబాబాద్ మున్సిపల్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ శ్రీరాం శివరావు పదవీ విరమణ చేసిన సందర్భంగా స్థానిక మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్ హాల్ లో శివరావుకు ఘనంగా వీడుకోలు - అభినందన సభ నిర్వహిసిన్వారు ఈ కార్యక్రమానికి మేనేజర్ జి .శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుతున్న కాలను గుణంగా నేటి ఆన్లైన్లో వ్యవస్థలో ప్రతి ఉద్యోగి ముందుచూపుతో ఆన్లైన్ విధానాన్ని అలవర్చుకోవాలన్నారు. శివరావు తన ఉద్యోగ సర్వీసులో ఎలాంటి మెమోకు అవకాశం ఇవ్వకుండా, ఆయన మాతృ సంస్థ రెవెన్యూ పురపాల సంఘం లోకి వచ్చిన తర్వాత అందరితో తలలో నాలుక లాగా పనిచేయటం ఆయన మంచితనానికి నిదర్శనం అన్నారు. ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ నిర్వహణలో అంకితభావంతో ప్రజలతో మమేకమై పని చేయాలని కోరారు. పదవి విరమణ చేసిన శివరావు ను శాలువా పూలమాలతో, మేనేజర్ జి.శ్రీనివాసరావు, టి పి.ఎస్ కే. ప్రవీణ్ మరియు పురపాల సంఘ అన్ని తరగతులు ఉద్యోగులు ఘనంగా సత్కరించారు. తొలుత మున్సిపల్ ఉద్యోగుల సంఘం తరపున సింగు రమేష్ సభ వేదికపై ఆహ్వానితులను ఆహ్వానించి, సభా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ లింగాల కుమార్ చింతల శ్రీనివాస్, ఆకుల కిషోర్ కుమార్, రామంచ సుధాకర్, భారత రమేష్, కాంపెల్లి శ్రీనివాస్ మున్సిపల్ అన్ని తరగతుల ఉద్యోగులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తొవ్వ దినపత్రిక లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన
జిల్లా బ్యూరో చీఫ్‌లు జిల్లా స్టాఫ్ రిపోర్టర్‌లు
నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు మండల రిపోర్టర్‌లు
సంప్రదించవలసిన ఫోన్ నెంబరు :
8328649322, 9398236146.

తొవ్వ
సామాన్యుని ఆవేదనకు అక్షర రూపమే నా తొవ్వకు స్ఫూర్తి
ఆదివారం 1 జూన్ 2025 పేజీలు 2



# భవనాలు శిథిలం
## బతుకులు భయం భయం

**ఆంధ్రజ్యోతి-భువనగిరి రూరల్:**

నిజాం కాలం నాటి భవనాలు. కొన్ని కూలిపోగా, మరికొన్ని కూలిపోయే దశకు చేరుకున్నాయి. వర్షాకాలం ఆరంభం కావడంతో ఈ భవనాలు ఏ సమయంలో నేలమట్టమవుతాయోనన్న భయం ప్రజల్లో నెలకొంది. చాలా వరకు ప్రభుత్వ కార్యాలయాలు దశాబ్దాల క్రితం నాటి భవనాల్లో కొనసాగుతున్నాయి. ఇప్పటికే ధ్వంసమైన భవనాల పై కప్పులు పెచ్చులూడుతుండగా, మరికొన్ని కురుస్తున్నాయి. వీటికితోపాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో స్థానికులు ఉండే ఇళ్లు కూడా శిథిలావస్థకు చేరాయి. ఎప్పుడు కూలి, ఏ ప్రమాదం జరుగుతుందోనన్న భయంతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. పాత భవనాలను గుర్తించి, వాటిని కూల్చేయడంలో అధికారులు విఫలమయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. భువనగిరి పట్టణ, మండల ప్రజలకు, రైతులకు రెవెన్యూ తదితర సేవలందించే భువనగిరి తహసీల్దార్ కార్యాలయం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. దీంతో కార్యాలయంలో పని చేసే అధికారులు, సిబ్బంది, కార్యాలయానికి వివిధ రెవెన్యూ సేవల పనుల కోసం వచ్చే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బ్రిటిష్ పాలకులు భారతదేశాన్ని పాలించే క్రమంలో భువనగిరి రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న ఈస్థలంలో బ్రిటిష్ అధికారులు విడిది చేసేందుకు 1930 సంవత్సరంలో ఈ విశాల భవన నిర్మాణం చేపట్టి కార్యకలాపాలు కొనసాగించారు.

### సూటిగా ఎదుర్కొనే ధైర్యంలేక
# దిగజారుడు రాజకీయాలు..
## పీసీసీ చీఫ్‌పై హరీశ్‌రావు ఫైర్

హైదరాబాద్: బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌తో రహస్యంగా సమావేశమయ్యారన్న పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. పీసీసీ అధ్యక్ష హోదాలో ఉండి చిల్లర వ్యాఖ్యలు చేస్తున్నారని దుయ్యబట్టారు. సూటిగా ఎదుర్కొనే ధైర్యంలేక దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. విలువలు విస్మరించి రేవంత్ రెడ్డి బాటలోనే నడుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బట్ట కాల్చి మీద వేసినంత మాత్రానా అబద్దాలు, నిజం అయిపోవన్నారు. ఇలాంటి ఆరోపణలు మానుకుని ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలుపై దృష్టిపెట్టాలని చురకలంటించారు. 'పీసీసీ అధ్యక్షుడి హోదాలో ఉండి మహేష్ కుమార్ గౌడ్ చేస్తున్న చిల్లర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. సూటిగా ఎదుర్కొనే ధైర్యం లేక దిగజారుడు రాజకీయాలు చేయడం సిగ్గుచేటు. విలువలకు తిలోదకాలు ఇచ్చి, రేవంత్ రెడ్డి బాటలోనే మీరూ నడుస్తున్నారు. బట్ట కాల్చి మీద వేసినంత మాత్రానా అబద్దాలు, నిజం అయిపోవు. పెళ్ళిలోనో, చావు లోనో కలిసిన సందర్భాలే తప్ప మీరు ఆరోపించినట్లు ఇతర పార్టీ నాయకులను గానీ, మా పార్టీ నుంచి వెళ్లిన నాయకులను గాని ఎప్పుడూ వ్యక్తిగతంగా కలిసింది లేదు. విలువలతో కూడిన రాజకీయాలు చేస్తాను తప్ప, మీ లాగా చిల్లర రాజకీయాలు చేసి లబ్ధి పొందాలని చూడను. ఇలాంటి ఆరోపణలు మానుకొని, స్థాయికి తగ్గట్లు వ్యవహరించాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు అమలు పై దృష్టి పెట్టాలని మహేష్ కుమార్ గౌడ్‌కు సూచిస్తున్నాం.' అంటూ హరీశ్‌రావు ట్వీట్ చేశారు.



# రైతాంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**నాణ్యమైన విత్తనాలు ఎరువులు, పురుగుమందులు సరిపడినన్ని అందుబాటులో ఉంచాలి**



**తొవ్వ,గార్ల మే31**

నాణ్యమైన విత్తనాలు ఎరువులు, పురుగుమందులు సరిపడినన్ని అందుబాటులో ఉంచాలని,కల్తీ విత్తనాలు అరికట్టాలని, ఎస్సీ ఎస్టీ రైతులకు ఉచితంగా విత్తనాలను అందజేయాలని, కన్నాయిగూడెం రైతులకు వెంటనే పట్టాలు మంజూరు చేయాలని అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తూ గార్ల మండల తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా అనంతరం వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జి సక్రు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం అయినందున బహిరంగ మార్కెట్లలోకి నకిలీ విత్తనాలు నకిలీ ఎరువులు , నకిలీ పురుగుమందులు వస్తున్నాయి వీటిని అరికట్టాలని నాణ్యమైన విత్తనాలు ఎరువులు పురుగు మందులు బహిరంగ మార్కెట్లలో రైతులకు సరిపడినన్ని అందుబాటులో ఉంచాలని ఎస్సీ ఎస్టీ రైతులకు విత్తనాలను ఉచితంగా అందజేయాలని మిగతా రైతులకు 50 శాతం సబ్సిడీ ద్వారా అందజేయాలని బ్లాక్ మార్కెట్లను నివారించా లన్నారు. రైతాంగానికి ఉండబడిన బ్యాంకులలో అప్పులన్నింటిని ఒకేదాపాలో రుణమాఫీ చేయాలని కొత్త రుణాలను సకాలంలో బ్యాంకులవారు ఎలాంటి కొర్రిలు పెట్టకుండా కొత్త రుణాలను ఇవ్వాలని వ్యవసాయ అధికారులు మట్టి పరీక్షలు నిర్వహించాలని వ్యవసాయ అధికారులు గ్రామాల్లో రైతుల వద్దకు వెళ్లి పంట మార్పిడి గురించి వాతావరణ మార్పుల గురించి అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆయన కోరారు. ఈ ప్రదర్శన ధర్నా కార్యక్రమంలో సంఘం నాయకులు మాలోతు మాన్య, గౌని మల్లేష్, సిహెచ్ గణేష్, కుషిని బాబురావు, గోళ్ళ మాధవరావు, పాలెపు వెంకటేశ్వర్లు, బొమ్మగంటి రాధ, భారతి, లక్ష్మి కుమారి సుధాకర్, యాకయ్య, కొండలరావు, రాజరత్నం, వెంకన్న, బద్రు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం

**౧-పొగాకు వాడకాన్ని ఆపేయండి మీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి**

**౧పొగాకు వాడటం వల్ల మీకే కాకుండా ఎదుటి వారి ప్రాణాలకు కూడా హాని కలుగుతుంది**




**జగిత్యాల, మే31,**

అంతర్జాతీయ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని ఆధ్యాత్మిక కుటుంబం సభ్యులు పొగాకు వలన కలిగే అనర్థాలగురించి తెలిపారు ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక కుటుంబం సంఘ సభ్యుడు మాజీ వాసవి క్లబ్ అధ్యక్షుడు, మాజీ మార్కెట్ కమిటీ సభ్యుడు సూర శ్రీనివాస్ మాట్లాడుతూ పొగాకు వాడటం అనేక అనర్థాలకు దారితీస్తుంది ఆరోగ్యాన్ని గుల్ల చేస్తుంది అని తెలుపుతూ వాటి వల్ల వచ్చే అనర్థాలు గురించి కూడా ఒక పా%శీ%లెంట్ ద్వారా వివరించారుసిగరెట్ లో పొగాకు ఉన్నంత వరకూ నోట్లో వెలుగుతుంది. కాల్చేసాక కాళ్ళకింద వేసి తొక్కేస్తాం నువ్వు ఏమిటో నీకు తెలుసు అదే పొగాకు వాడటం వలన ఏదో ఒకరోజు కాలం కాలగర్భంలో నిన్ను తొక్కేస్తుంది పొగాకు లేని సిగరెట్ పీకని విసిరేసినట్లు జీవం లేని నీ శవాన్ని విసిరి అవతల పడేస్తారు. అదీ నీ విలువ...తగలబెడితే నీ బూడిద తీసుకెళ్లి ఏ నదిలోనో కలిపేస్తారు పూడ్చిపెడితే నెలల తరబడి కుళ్ళిపోతూ ఉంటుంది నువు పౌడర్లూ, క్రీములూ అద్ది పోషించుకున్న నీ శవం.వెలిగినంతసేపే గర్వంగా ఉంటుంది,సిగరెట్ కైనా నీకైనా, ఒక్కసారి వెలుగు కోల్పోతే అందరూ చేరేది మట్టిలోనికే. నీ డబ్బు,నీ పేరు,నీ కులం,నీ మతం,నీ హోదా,నీ అందం అన్నీ నీ శవం ముందు కూర్చుని ఏడుపు నటిస్తూ ఉంటాయి ఏమొచ్చింది నీతో? ఏం మిగిలింది నీకు?నువ్వు పంచిన ప్రేమ,నువ్వు కల్పించిన నవ్వులు..ప్రతి వర్షపు చినుకూ జతకట్టి చెరువుని నింపినట్లు,నీకోసం ప్రేమగా కారే ప్రతి కన్నీటి బొట్టూ జతకట్టి నీ చితి వద్ద జ్ఞాపకంగా జనిస్తాయి. కట్టెగా కాలిపోకు,జ్ఞాపకంగా మిగిలిపో.మహర్షిలా మరణం పొందు,మరో జన్మ అక్కరలేదు తాగినా పొగ పీల్చిన ముప్పేసిగరెట్లతో గుండెజబ్బులు, క్యాన్సర్ల వంటి రకరకాల జబ్బుల ముప్పు పెరుగుతుంది. ఈ విషయం తెలిసినా కూడా కొందరు రోజుకు ఒకట్రెండు సిగరెట్లు తాగితే ఏమీ కాదులే అని భావిస్తుంటారు. ఇది నిజం కాదని బయటపడింది. సిగరెట్లు కాల్చే అలవాటు లేనివారితో పోలిస్తే.. జీవితకాలంలో సగటున రోజుకు ఒక సిగరెట్ తాగినవారికి అకాల మరణం ముప్పు 64% పెరుగుతుండటం గమనార్హం. ఇక సగటున రోజుకు 1-10 సిగరెట్లు తాగేవారికిది 87% వరకూ ఉంటోంది. ఈ పొగ సంబంధ మరణాలకూ వూపిరితిత్తుల క్యాన్సర్‌కూ బలమైన సంబంధం ఉంటున్నట్టూ పరిశోధకులు గుర్తించారు. రోజుకు సగటున ఒకటి, అంతకన్నా తక్కువ సిగరెట్లు కాల్చేవారికి వూపిరితిత్తుల క్యాన్సర్‌తో మరణించే ముప్పు 9% ఎక్కువగా ఉంటోంది. అదే 1-10 సిగరెట్లు తాగేవారికిది 12% అధికంగా ఉంటోంది. అంతేకాదు.. ఎంఫిసీమా వంటి శ్వాసకోశ సమస్యలు, గుండె జబ్బుల మూలంగా తలెత్తే మరణం ముప్పు సైతం వీరికి ఎక్కువగానే ఉంటుండటం గమనించాల్సిన విషయం అని తెలిపారు.పొగాకు తినడం వల్ల సిగరెట్ తాగడం వల్ల నష్టాల్లో ప్రతి సిగరెట్ డబ్బా పైన గుట్కా ప్యాకెట్ పైన డేంజర్ ను తెలుపుతూ మాకు ఇస్తూ మనిషికి హానికరమని చెప్పినప్పటికీ కూడా ప్రజలకు తెలిసి కూడా వాటిని వాడకంలోకి నిత్యవసర వస్తువు లాగా మనిషి లొంగిపోతున్నాడు కావున ఒక మనిషి ప్రాణం కాపాడే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాల తగు చర్య తీసుకుని ఈ ఉత్పత్తి ఫ్యాక్టరీలను ఇండియా మొత్తంలో బంద్ చేసినప్పుడు అది మనిషిని కాపాడిన వారముఅయితామని తెలియజేసారు.

# పొంగిన ఆకేరు చెక్ డాం, అక్రమ ఇసుక రవాణా కొంతవరకు చెక్కు

**తొవ్వ, నర్సింహులపేట, మే. 31**



మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలంలోని కౌంసల్యాదేవిపల్లి ఆకేరు వాగుచెక్ డ్యాం పొంగిపోవడంతో అక్రమ ఇసుకరవాణాకు కొంతమేరకు చెక్ పడినట్లయిందని గ్రామస్తులు అంటున్నారు. ముఖ్యంగా గ్రామ రైతులకు వానాకాలం పంటలకు డోకా లేదని రైతులు ఆనందంతో పొంగి పోతున్నారు. కానీ గత సంవత్సరం వానాకాలం పంట పొలాలు వరదలు దాటికి కొట్టుకొని పోయాయని ఇంతవరకు ప్రభుత్వం నుండి పంట నష్టపరిహారం కొందరికి అందలేదని, అధికారులను అడిగితే ఎప్పటికప్పుడు వస్తాయని చెప్పుతూ దాటేస్తున్నారని కొంతమందికి వచ్చి అసలైన లబ్ధిదారులకు నష్టపరిహారం రాలేదని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా నష్టపరిహారం అందేలా చూడాలని లేని యెడల అందరము పోయి అధికారుల దగ్గర ధర్నాలు చేస్తామని, రైతుల తరపున నిలదీస్తామని మాజీ ఉప సర్పంచ్ కొత్త వెంకటయ్య అన్నారు.

# వరంగల్ తరలి వెళ్లిన ఎమ్మార్పీఎస్ శ్రేణులు

**ఉద్యమాలకు దక్కిన గుర్తింపు పద్మశ్రీ**

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సోమారపు లింగయ్య**

**తొవ్వ దంతాలపల్లి,మే 31**

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) వ్యవస్థాపకులు మంద కృష్ణకి పద్మశ్రీ అవార్డు రావడం ఉద్యమాలకు దక్కిన గుర్తింపుగా మాదిగ జాతి భావిస్తుందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సోమారపు లింగయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పద్మ పురస్కారాలు 2025 ప్రధానోత్సవంలో భాగంగా న్యూ ఢిల్లీలో వ్యక్తిగత విభాగంలో తెలంగాణ నుండి ప్రజా వ్యవహారాల రంగంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా మంద కృష్ణ పద్మశ్రీ అవార్డు తీసుకొని స్వస్థలమైన వరంగల్ కు వస్తున్నందున ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు ఘన స్వాగతం పలకడానికి భారీ ఎత్తున తరలి వెళ్ళినట్లు తెలిపారు. గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ను స్థాపించి రిజర్వేషన్ కొరకు పోరాటం చేసిన మందకృష్ణకు పద్మశ్రీ రావడం యావత్ మాదిగ జాతి గర్విస్తుందని అన్నారు.

